తొలిప్రేమ

వెన్నెల

డియర్ శకుంతలా!

కుశలమా! నేను ఎలా ఉన్నానో ఈ లెటరు చదివిన తరువాత నీవే అర్థం చేసుకోగలవని నా నమ్మకం. నీ జీవితం వడ్డించిన విస్తరి లాగా సాగిపోతున్నదని చెప్పావు. నా స్నేహితురాలి జీవితమైనా ఆనందంతో సాగిపో తున్నందుకు చాలా సంతోషం.

మన బాల్యం... ఎంతో తియ్యగా, పవిత్రంగా, అమాయకంగా గడిచిపోయింది కదా! గడచిన గతంలో పిల్లగాలులు, మల్లెపూల గుభాళింపులు, మత్తకోకిల ఈల పాటలు గుర్తొస్తున్నాయి. యవ్వనం ప్రవేశించింది నా జీవితంలో కష్టాలు మొదలయ్యాయి.

కోల ముఖంతో, వయస్సు తెచ్చిన వన్నెతో నెలవంకలా దిన దినం క్రొత్త అందాలు సంతరించు కుంటున్న నన్ను వింతగా, వ్యామోహంగా, వక్రంగా చూస్తున్న ఆకలి చూపులు ఇబ్బంది పెట్టేవి. ఈ పరిస్థితుల్లోనే సూర్యం ప్రేమ నన్ను లాలించేది. బుజ్జగించేది. చిన్న తనం నుంచి అనుకున్న సంబంధమే కనుక ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదు. సరికదా! ఆమోదించడమే కాదు, ఆనందించారు మా అనుబంధానికి.

అలా ఆనందనౌకలా పయనించే నా జీవితం ఒక్కసారి నడి. సముద్రంలో మునిగిపోయింది 'ఆమె' రాకతో. ఆమె నా బ్రతుకును నాశనం చేసిన పిశాచి. అవును. మా బావ సూర్యంతో అక్రమ సంబంధం పెట్టుకుంది. అది కూడా చాలా చిత్రంగా జరిగింది. నేస్తమా! ఏమి చెప్పమంటావు? ఒక దూరపు బంధువు మా బావవాళ్ళ ఇంటికి వచ్చింది. తన భర్తతో చెప్పి బావకి ఉద్యోగం వేయిస్తానని చెప్పింది. మా పెద్దలు, బావ తల్లిదండ్రులు అందరూ సంతోషించారు. కాని, నాకే ఆనందం కలుగలేదు. సరికదా! ఆమెని చూస్తే, ఒకలాంటి చెడ్డ అభిప్రాయం కలిగింది. మా బావని తన్నుకుని పోవడానికి వచ్చిన గ్రద్దలా అనిపించింది. పైగా ఆమె బావని ఏదోదో అనడం, చనువుగా భుజంపై చెయ్యి వెయ్యడం నాకు నచ్చలేదు.

బావ ఉద్యోగానికి ఢిల్లీ వెళ్ళే ముందు మా పెరటిలోని సన్నజాజి చెట్టు వద్దకి వచ్చి నన్ను పిలిచాడు. బావని చూడగానే ఒక్కసారి బావురుమని ఏడ్చాను. ఎందుకంటే బావ తప్ప నాకు ఏదీ ఇష్టమయ్యేది కాదు. అప్పటి వరకూ అమ్మ కొంగు పట్టు కుని తిరిగే నేను బావ తో నిశ్చితార్థం జరిగాక 'బావే లోకం. బావే సర్వం' అనుకునే దాన్ని ప్రతి విషయంలోనూ పోటీ పడి